# అనామకుడి డైరీ

## 'రుణా ఖాన్'

నా సహచరుడు. మిత్రుడు రుణా ఖాన్ సెక్రెటేరియెట్‌లో చాలా పేరుమోసిన అప్పుల మాస్టర్! (అప్పులు పెట్టడంలో కాదు తీసుకోవడంలో)నా కంటే సర్వీస్‌లో సీనియర్.

అప్పట్లో అతని అసలు స్వరూపం తెలియనందువల్ల ఇతరుల వ్యక్తిగత వ్యవహారాల్లో కూపీలు లాగడంలో శ్రద్ధ లేనందువల్ల. అతని విషయం ఆదిలో అవగాహన కాలేదు.

అప్పులు అవసరమయినవాళ్ళు ఎంత మందో, వడ్డీకి అప్పులు యివ్వవలసిన అవసరంగలవాళ్ళు అంతే మంది వుండే వారు. అయితే కాబూలీ వాళ్ళకీ వీళ్ళకీ తేడా ఏమిటంటే. కాబూలీవాడు కత్తి దగ్గర పెట్టుకుని దరీ పట్టుకు పోతాడు. వీళ్ళు జీతాలు యిచ్చే సమయానికి (అంతా ఒకటే ఆఫీసు కుటుంబం వాళ్ళుకదా మరి:) చిరునవ్వుతో. దగ్గర వుండి. వడ్డీ లెక్క పెట్టుకుని తీసుకు పోతారు. అంతా పెద్ద మనుష్యుల వ్యవహారం, మాటలు తప్ప - కత్తులూ కటార్లూ వుండవు.

రుణా ఖాన్‌కి ఒకసారి అర్జంటుగా అయిదు వందలు అప్పు కావాల్సి వచ్చింది.

అంతకుపూర్వం ఒకసారి నేను వాడుకగా కానే కొట్లో ఖాతా పెట్టిస్తే. బియ్యం, పప్పులు వగైరా అనాజ్ సామాన్లు కొనుక్కుంటానన్నాడు. వాడికి చాలా మంది పిల్లలు. నేను చూశ్శేదు.

అయితే యీ అయిదు వందలు చాలా అర్జంటుగా అవసరం అయింది. ఖాన్‌గారి భార్యగారి వైద్యం కోసం.

అందుకని. అడపాతడపా అవసరం అయినప్పుడు నాకు అప్పిచ్చే చేబదుళ్రావ్ జ్ఞాపకం వచ్చాడు. ఇతగాడు ప్రావిడెంటు ఫండ్ లోన్ అనీ. మోటారుసైకిల్ లోన్ అనీ. పండగలోన్ అనీ. ఎన్నిరకాల లోన్లు వస్తాయో అన్నీ తీసేసుకుని (ఉద్యోగులకి ప్రభుత్వం యిచ్చే లోన్లన్నీ వడ్డీ లేకుండానో. నామమాత్రపు వడ్డీతోనో నే కదా:) ఆ డబ్బు అంతా వడ్డీకి తిప్పుతూ వుంటాడు.

నాకు మా ఆఫీసులో ఏ నెల కానెల ఖచ్చితంగా చేసిన అప్పు తీర్చేస్తానని మహ చెడ్డ పేరుంది. అందుకని నేను చెప్పగానే. అప్పివ్వడానికి చేబదుళ్రావ్ సంతోషంగా ఒప్పుకున్నాడు. 'మీరు చెప్పబట్టి యిస్తున్నాను గురూగారూ.' అని మరీ మరీ చెప్పి, మరీ యిచ్చాడు. ఏదో బాధ పుడు. చెప్పిందే చెప్పడం అలవాటు అని లెక్క చెయ్యలేదు

అయితే రుణా ఖాన్ తరవాత నెల కట్టవలసిన వడ్డీ కట్టనే లేదు. ఇదీ అదీ కలిపి వచ్చే నెల యిచ్చేస్తానంటే చేబదుళ్రావ్ నప్పుడు చెయ్యలేదు. ఇలా ఆరేడు నెలలు గడిచాక. అనుమానం వచ్చి ఖాన్ ఇంటికి వెళ్ళి అడిగితే.

"ఇంటికి వచ్చి అప్పు తీర్చమనడానికి నీకెన్ని గుండెలు. ఛే: నీ కేసు నన్ను ఋద్దుందా? యీ బస్తీలో నా పరువేంగాను: ఇంకోసారి యిల్లా వచ్చి అడిగావంటే. పొడిచి పారేస్తా-ఖబడ్దార్" అని ఆ వాడలో పరువుగల ఆ వ్యక్తి కోపగించుకున్నాట్ట!

దాంతో కారెత్తిపోయిన చేబదుళ్రావ్ మాయింటికి వచ్చాడు. అప్పువాళ్ళు మా యింటికి రావటం మా యింటా. వంటా లేదు. మునిసిపాలిటీవాళ్ళ టాక్సులు కూడా మా ఆవిడే స్వయంగా వెళ్ళి ఆఫీసులో కట్టి వస్తుంది.

తను యిచ్చిన అప్పుని ఎల్లాగైనా తీర్పించమనీ. అధమం వడ్డీ అయినా యిప్పించమనీ (అప్పటికే అది అసలంత అయింది:) నా బాధ్యతమీదనే తాను అప్పిచ్చాననీ చేబదుళ్రావ్ చాలా బాధపడ్డాడు.

ఖాన్ అడిగితే నీ పేరు చెప్పానుగాని ఇందులో నా బాధ్యత ఏముందని నేను. జామీను లేకుండా ఎవరండీ అప్పిచ్చేది. మీ జామీనుమీదనే యిచ్చానని అతను. నేనెప్పుడు జామీను యిచ్చానని నేను. ఏమైనాసరే. ఖాన్ యివ్వకపోతే. మీరు యివ్వవలసిందేనని అతను.

జామీను యివ్వడంలో యింత "పీకులాట పంచాంగం" వుందని అంతవరకు తెలియదు. సరేలే. ఆ సమయం వస్తే. ఆ డబ్బు నేనే కట్టేసి. నా బస్తీలో నా పరువు. ఖాన్ బస్తీలో అతని పరువు కాపాడ్డానికి నిశ్చయించుకున్నాను.

అయితే. ఆ అవసరం రాలేదు. ఈ దరిద్రం అప్పుమీద నీళ్లువదులుకున్న చేబదుళ్రావ్ మళ్ళీ కనబడలేదు. ఇంకా ఒత్తిడిచేస్తే ఖాన్‌చేత పొడిపించి పారేయిస్తాననుకున్నాడో. ఏమో!

నీతి: అప్పు తీసుకున్న వాడికంటే. జామీను వున్నవాడి బాధ్యత ఎక్కువ అని నవ్వులూ తెలుసుకోవలసింది!

—వేమరాజు నరసింహారావు

---

తూంటే తల ఒక పక్కకి వాల్చి సిగ్గుపడి పోతూ చేతిలో పూలగుత్తి నాకిచ్చాడు.

వెంటనే "అమ్మగారూ డబ్బులియ్" అని అడుగుతాడనుకున్నా.

కాని వాడు నన్ను చూసి ఆనందపడి పోయి నవ్వుతూ "అమ్మగారూ ఫాంక్యూ" అన్నాడు.

నా పక్కనున్న కొత్తగావచ్చిన ఆఫీసు మేనేజరు 'ఫాంక్యూ' కాదురా 'థాంక్యూ' చెప్పు అన్నాడు. వాడికి 'థా' పలకదని అతనికి తెలీదు.

వాడు నన్ను చూసి మళ్ళీ సంతోషపడి పోతూ నవ్వి "అమ్మగారూ: నాకు జొరం ఒచ్చినప్పుడు నన్ను చూట్టానికి మాయింటి కొచ్చారు:" అన్నాడు.

"అవున్నా ఒచ్చాను: అది సరే 'అమ్మగారూ డబ్బులియ్. అని అడగలేదేం" అన్నాను. వాడడక్కపోతే ఏదో వెలితిగా ఫీల్ అయిన నేను.

వాడు వాళ్ళమ్మవైపు ఒకసారి చూసి మళ్ళీ నావైపు తిరిగి అదే నవ్వుతో "డబ్బులడగనమ్మగారూ: నా కోసం శానా డబ్బులిచ్చారంటగా. మా అమ్మ చెప్పింది!" అన్నాడు తలవంచుకొని అమాయకమైన కృతజ్ఞత ప్రదర్శిస్తూ.

వాడి మాటలు విన్న నాకు వాడు అక్షరాలా నిజంగా శ్రీరామచంద్రుడిలా కనిపించాడు. ఆ మూడేళ్ళ బీద పిల్లవాడికున్న జ్ఞానం చుట్టూవున్న మిగతా పనివాళ్ళకుంటే దేశం బాగుపడేదిగదా అనిపించింది ఒక్కక్షణం.

నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నేను వంగి వాడి రెండు చేతులు నా చేతుల్లోకి తీసుకుని. "ఆ డబ్బులు మీ అమ్మకిచ్చాను. నీ మందులకీ టానిక్కులకీ. నీకు 'చాక్లెట్లు' కావాలి గదోయ్!" అంటూ వాడి చేతుల్లో అయిదురూపాయలనోటుపెట్టాను.

వాడి ముఖం సంతోషంతోనూ, ఆనందంతోనూ విప్పారి నన్ను చూసి తృప్తిగా నవ్వాడు. "ఫాంక్యూఅమ్మగారూ" అంటూ. వాడి చిన్ని కన్ను పూర్తిగా మూసుకుపోయింది.